# ఇల్లు అద్దెకు

'ఇల్లు అద్దెకు ఇవ్వబడును" అని బోర్డు వ్రాయిద్దాం అనుకున్నాను. ఎవరో 'సగం చాలు' అన్నారు.

పోనీ కదా అని 'ఇల్లు అద్దెకు' అందా మనుకున్నాను. ఈ సారి సగం చాలని నేనే అనుకుని 'అద్దెకు' అని మా గేటుమీద సుద్ద ముక్కతో వ్రాసేశాను.

మేం ఈ మధ్యనే ఈ ఊళ్ళో ఇల్లుకట్టు కున్నాం 'కోలనీ'కి దగరగాను. స్టేషనుకి ఎదురుగా ఉన్న రోడ్డుమీదుగా పోతే మా యింటికి ఇట్టే చేరతారు.

ఈ మధ్యని ఎవరో 'ఈ ఊళ్ళో ఇల్లుఒక పట్టాన దొరకవండీ బాబూ! చస్తున్నాం' అని అంటూంటే నా చెవినిబడి 'పోనీ! అందరికీ తెలుస్తుందికదా!' అని పత్రికలో ఈ ప్రకటన చేయిస్తున్నాను. అలా 'కొంప' లేక బాధపడుతూన్నవాళ్లకి ఇది మంచి తరుణము,

ఎనిమిది వేల రూపాయలు 'లోన్' తీసుకొని మొన్న మొన్ననే ఇల్లుకట్టించాము. దక్షిణంవైపు భాగంలో మేంఉంటున్నాం. ఉత్తరంవైపు భాగాన్ని మీలాంటివాళ్లకి ఎవరికేనా అద్దెకి ఇవ్వాలనే ఉద్దేశ్యం మాకే కాడో ఉంది. ఆవచ్చిన అద్దెతో చేసిన అప్పు తీర్చుయొచ్చు అనికూడాను.

వాటాఅంతా కలిపి రెండుగదులు, ఓ నడవ ఓ వంటిల్లు, ఓ సారు ఉంటాయి. అద్దె ఎంతో ఎక్కువలేదు. డబ్భైరూపాయలే.

'ఇంత అద్దే!' అనుకుంటారేమో. మేం చేసిన అప్పు తీర్చడమే కాకుండా ఏడాదికి 240 రూ ఇంటికి పన్నుకట్టాలి. అంచేత మీరు మాకష్టంకూడా కొంచెం ఆలోచించండి.

'ఎలక్ట్రిసిటీ'కి వేరేను. మీటరురీడింగులో మీరుసగం మేంసగం భరిద్దాము. మరి మీ ఇంట్లో రేడియోకాని, ఫానులుకాని వాడకూడదు (హీటర్లుకూడాను.)

అసలు చెప్పటమే మరచిపోయాను. మా యిల్లు కాలేజి విద్యార్థులకి, యూనివర్సిటీ స్టూడెంట్సుకి ఇవ్వతలచుకోలేదు. ఎందుకంటారేమో! మాపక్కింట్లో ఆమధ్యని ఎవరో పెళ్ళికాని ఇంజనీరు దిగి ఆ ఇంటి వారి అమ్మాయితో 'ప్రేమాయణం' వెలిగించాడట. మాకూ ముగ్గురు పెళ్ళికాని ఆడపిల్ల లున్నారు! స్టూడెంట్లేకాదు పెళ్ళికాని ఉద్యోగస్థులకి కూడా ఇవ్వను.

ముచ్చటగా ఓ మొగుడూ, ఓ పెళ్ళాం ఉన్నవాళ్లకి మా యిల్లు ఎంతో అమరికగా ఉంటుంది. అసలు పిల్లలుండకపోతేమంచిది. 'ఒకటి, అర' అయితే ఫరవాలేదు. ఉన్నా, వాళ్ళు అస్తమానూ ఏడవకూడదు.

## కె. పార్థసారథి

మా యింటికి చుట్టాలు ఎక్కువవస్తారా? అలా అయితే అసలు ఇవ్వము. నా యిల్లు ఎప్పుడూ ప్రశాంతంగా ఉండాలి. (నా ముగ్గురు కూతుళ్ళు 'హార్మణీ' మీద సంగీతసాధన చేస్తారు కనుక.)

మా యింటి పక్కనుంచే 'పైపులైను' వెళుతోంది. 'ఎలాగా కొళాయి పెట్టిస్తాను గదా!' అని ఇంట్లో నుయ్యి తవ్వించలేదు. ప్రస్తుతం మేంకూడా వీధి కొళాయినీళ్ళే మోయించుకుంటున్నాం. ఒకవేళ మీకు కొళాయి అంత అత్యవసరమనితోస్తే ఓ అయిదువందలు అడ్వాన్సుగాయిస్తే కొళాయికూడా పెట్టిస్తాను. నెలనెలకి మీరు అద్దెని మిగలాయించుకోవచ్చు.

ఇంతకీ అసలు మీరు బ్రాహ్మలేనా? కాకపోతే అసలుకుదరదు. మాయిల్లుఅపవిత్ర మౌతుంది.

### గమనికలు:

ఇంట్లోగోడలకి మేకులు కొట్టకూడదు.—


## జమ్మి వారి లివర్ క్యూర్

పసిబిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు క్రమమైన నెలవారి కార్యక్రమం.

పసిపాపల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు మా ఖాతాదారుల సౌకర్యము నిమిత్తము, మా డాక్టరుగారు యీక్రింది ప్రదేశములలో ప్రతినెల నిర్ణీతమైన తేదిలలోను, గంటలలోను, తగిన సలహాలిచ్చుటకై హాజరులో నుండగలరు.

సలహాలిచ్చు వేళలు ఉ॥ 9 నుండి 11 వరకు సా॥ 3 నుండి 5 వరకు

| సలము | తేదీ | అడ్రసు |
|---|---|---|
| నెల్లూరు | 6, ఉ॥ | అజంతా కఫే, ట్రంకురోడ్. |
| సికిందరాబాదు | 8, ఉ॥ | తాజ్ మహాల్ హోటల్, సరోజినీదేవిరోడ్. |
| హైదరాబాదు | 9, ఉ॥ | తాజ్ మహాల్ హోటల్, కింగ్ కోఠీరోడ్. |
| తెనాలి | 12, ఉ॥ | కన్నికాపరమేశ్వరి సత్రం. |
| గుంటూరు | 14, ఉ॥ | మెసర్సు మెడికల్ స్టోర్సు, కొత్తపేట. |
| మచిలీపట్నం | 16, ఉ॥ | మెసర్సు ఆనంద ఫార్మసీ, కెమిస్ట్సు, మెయిన్ రోడ్. |
| రాజమండ్రి | 19, ఉ॥ | మెసర్సు ఈశ్వరదాస్ & కంపెని, ఏజెంట్లు జాండు కం॥ 3/101 ఇన్నీస్ పేట. |
| భీమవరం | 20, ఉ॥ | మెసర్సు ప్రసాద్ సన్సుఅండ్కం, కెమిస్ట్సు, |
| జంషడ్‌పూర్ | 15, ఉ॥ 9-11 సా॥ 4-6 | సిటి కెమిస్ట్సు, సాక్చి. |
| ఖరగ్‌పూరు | 4, ఉ॥ సా॥ | మెసర్సు యునైటెడ్ మెడికల్ స్టోర్సు, కెమిస్ట్సు & డ్రగ్గిస్ట్సు: ఎన్. టి. ఇ. 155, రైల్వే మార్కెట్టు. |

### జమ్మి వెంకటరమణయ్య & సన్సు,

బ్రాంచీలు:

* గుండా కృష్ణమూర్తి బిల్డింగ్ : 17/329, నాగేశ్వరరావు పంతులురోడ్, గాంధీనగర్ P. O., విజయవాడ-2.

* ఓరుగంటివారి వీధి, విజయనగరం సిటీ, * 132/1, హారిసన్‌రోడ్, కలకత్తా.

# ఇల్లు అద్దెకు

మేడమీద మంచాలు వేయకూడదు.—తలుపులు గట్టిగా వేయడంలాంటివి అసలు పనికిరావు.—పిల్లలు తలుపులమీద, గోడల మీద ఏంరాయడానికి వీలులేదు, వంట కుంపటిమీదే చేసుకోవాలి. (పొయ్యి వాడకూడదు)

'ఖాళీ జాగా ఉందికదా' అని మొక్కలు పాళ్ళు ఏవీ వేసుకుందుకి వీలులేదు. పెరడంతా మాకిందే ఉంటుంది.

డాబా ఉందికాని అంతా మేమే వాడుకుంటాం. అప్పుడప్పుడు మీరు ఏమేనా ఎండ బెట్టుకోవచ్చు.

ఇంట్లో పనిమనిషి ఒక్కత్తే రెండిళ్ళకీ పనిచేయాలి, అదికూడా పని మాకుముందు చేసి తరువాత మీకు చేస్తుంది.

ఈమాత్రం నిబంధనలు ఈ ఊళ్ళో ఎక్కడేనా ఉంటాయి. ఇంకా మేము నయం. (ఇదివరకు మేం అద్దెఇంట్లోఉండి అవన్నీ అనుభవించాం కనుక.)

ఇంక మాయింటి ప్రసక్తిఅయితే ఇప్పుడు బజారుకి కొంచెందూరం అయినా ఊరు అన్నివైపులా విస్తరిస్తోంది కనుక, అప్పటికి మాయిల్లు సరిగా మధ్యస్థంగా ఉంటుంది. అయినా అబాధేం లేకుండా మాయింటి దగ్గరే సిటీబస్ కూడా ఆగుతుంది. ఓ అణా యిస్తే బజారులో దింపుతాడు. సరి స్టేషను ఎలాగూ దగ్గరే కదా!

సినిమాహాలులన్నీ దూరమే. అది మీకే మంచిది. అస్తమానూ వెళ్ళి డబ్బు తగలెయ్యక్కరలేదు. యూనివర్శిటీ బస్సు మా ఇంటి ముందునుంచి వెడుతూంటుంది. దక్షిణంవైపు మేం ఉన్నా మీ వాటాకి పడమటివైపునుంచి గాలి ఎత్తేస్తుంది. ఆబెంగేం మీ కక్కరలేదు.

ఇల్లు మొన్న మొన్ననే కట్టాం. అంచేత కారడం లాంటివి ఇంకా లేవు. ఇకముందు అలాంటి వేమేనా జరిగితే ఆ పనంతా మీ పూర్తిసహాయంతో మేం బాగుచేయించేయ గలము.

ఇంతటి సదవకాశం ఈ పట్టణవాసులకి దొరుకుతుందనుకోను. ఆలసించిన ఆశాభంగము. మళ్ళీ కాలేజీలు అవీ తెరిస్తే ఇంకా చాలమంది వచ్చిపడతారు. తొందరపడండి. ఈ పై నిబంధనలన్నిటికీ ఒప్పుకున్నవారు ఒక తెల్లకాయితంమీద క్రింది వాటికి సమాధానాలు వ్రాసి నింపండి. దీనికేం డబ్బు కట్టక్కరలేదు.

పేరు, వయసు, ఉద్యోగం, రాబడి, వివాహితుడా? కాదా? కులం గోత్రం, పిలలు (ఆడా, మగా ఎందరెందరు?)

సరా, యింట్లో దిగేముందు మీ కుటుంబంతోసహా నాదగ్గర చిన్న 'ఇంటర్వ్యూ' లాంటిదానికి హాజరుకావాలి.

ఇల్లు ఈ మధ్యనే కట్టను కనుక మా యింటిమీద 'రెంట్ కంట్రోలరు' కేం అధికారంలేదు. అంతా నా హక్కు. మీరేమేనా నిర్బంధంమీద జొరబడదామనుకొంటారేమో? నాకీ ఊళ్ళో చాలా పలుకుబడుంది.

అద్దె మాత్రం నెలయ్యేసరికల్లా తప్పకుండా నాకు ముట్టాలి.

బహుశా ఇంతటి మంచిగొప్ప అవకాశం మీకు దొరకదు. తొందరపడండి. నన్ను మా కొత్త యింట్లో కలుసుకొని ముచ్చటించండి.

—కొత్తగా ఇల్లుకట్టుకొన్న
ఇంటి యజమాని." ★


# తరచుగ మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనచిహ్నము. శరీరాన్ని గుల్లచేయడమేకాకుండా యీ వ్యాధి, తనబంధంలో చిక్కిన వారిని ఆరోజుకారోజు మృత్యువుకు అసన్నుని చేయును. ప్రథమదశలో శారీరక మానసికశ్రమలకు యిచ్చగించకుండుట, నడుములో నొప్పి, చూపు మాంద్యము, కౌడల్లో తిమ్మిరి, నరముల బలహీనతతో యీ వ్యాధి బొడచూపును. పై లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు నోరు యెండుట, దురదలు, కాళ్ళలో పగుళ్లు తూకంతగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును.

"వీనస్ ఛారమ్" మాత్రలు వాడి, అనేక వేలమంది తమబాధల నుండివివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి, "వీనస్ ఛారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివైద్య విధానప్రకారం అమూల్య ఓషధుల, శాకపదార్థముల, స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి.... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము, 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును. కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ఛారమ్" కొద్ది వ్యయముతో, సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు. నిరాహారముతో నుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును. వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును.

ధర: 50 మాత్రల సీసా రు. 6-75

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

లభించు స్థలము:

Venus Research Laboratory (A.P.W)

P. O. Box No. 587, Calcutta.


# న్యూఢిల్లీ లేఖ

(7-వ పేజీ తరువాయి)

చాలి. అధికారులనునియమించేటప్పుడువిద్యార్హతలను మాత్రమేకాక, నాయకత్వం, నిజాయితీ, సంఘటనశక్తి, ఉత్సాహం మొదలైన అర్హతలు ఉన్నాయో లేవో చూడాలి.

దేశంలో శాసనాలను పునర్విమర్శచేసి పునర్నిర్మించాలి. పన్నులవిధానం, యజమాని కార్మిక సంబంధాలు, విద్యావిధానం-వీటన్నిటికీ ఇప్పటున్న ప్రయోజనంకాక భిన్నమైన, నూత్నమైన ప్రయోజనం ఏర్పడాలి."

రెండుపాయింట్లు చెబుతాను: పార్లమెంటులో ప్రణాళికపై చర్చ జరిగేటప్పుడు డా॥ రఘువీర తమ యీ సిద్ధాంతాలన్నీ ఉద్ఘాటించి ఉండవలసింది. ఆయన అప్పుడే ఈ అడుసవాళ్ళు వేసివుంటే రెండో ప్రణాళిక ఈ దురవస్థలో పడివుండేదికాదు. ఇది మొదటిపాయింటు. రెండోది: డా॥ రఘువీర ఇప్పుడు ప్రతిపాదించే సూత్రాలన్నీ రెండవ పంచవర్ష ప్రణాళిక తయారయే సమయంలోనే ప్రతిపాదితమయ్యాయి. ప్రణాళికను అడుగునుంచి (అంటే ప్రజల నుంచి) కట్టుకురావాలని అప్పుడూ అంతా అన్నారు.

పత్రికావిలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ జయప్రకాష్ తమ బీహారురాష్ట్రంలో జరిగిన ఒక సంఘటన వివరాలు చెప్పారు. వ్యవసాయదారులలో శ్రద్ధ, ఉత్సాహం లేకపోవటంవలన కనీసం లక్షటన్నుల ఆహార ధాన్యాలు వృథాఅయిపోయాయట. గంగానదిలో వరదలు వస్తున్నట్లు వ్యవసాయదారులు చూశారు. సమయానికి రెండు కాలవలు గనుక మూసివేసినట్లయితే పొలాల్లో నిలవ ఉన్న దాదాపు లక్షటన్నుల ధాన్యం గంగపాలయ్యేదికాదు. కాని కాలవల్ని కట్టెయ్యాలనే శ్రద్ధ వారికిలేదు. దీనికి కారణం నూరేళ్ళ పరపరిపాలన అని శ్రీ జయప్రకాష్ అన్నారు. కాని అసలుకారణం శ్రేయోరాజ్య సిద్ధాంతమేనని నిరాఘాటంగా చెప్పవచ్చు. ప్రతిదానికీ ప్రభుత్వంమీదనే ఆధారపడే అలవాటువల్ల వచ్చిన అనర్థం ఇది. ఈ శ్రేయోరాజ్య సిద్ధాంతాన్నే ఇంకా విస్తారంగా వ్యాపింపచేయాలని డా॥ రఘువీర అభిప్రాయం. శ్రీ జయప్రకాష్‌నారాయణ్ కమ్యూనిటీ ప్రాజెక్టులను బహిరంగంగా నిరసించారు. వీటిమీద అపార ధనం దుబారా అవుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. డా॥ రఘువీర ఈ ప్రాజెక్టులు సాధించిన విజయాలను బాహాటంగా మెచ్చుకున్నారు. "గ్రామ సేవక శిబిరాలలో యాభైయేసిమంది గ్రామసులతో మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలకు అవి ప్రారంభమైన 1957 అక్టోబరు 2 వ తేదీ నుంచీ గ్రామస్థులు విరివిగా హాజరవుతున్నా" రని ఆయన తమ వ్యాసంలో వ్రాశారు. ★